జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం, మార్చి 22 2024 పేజీలు : 6

# పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్



**టౌన్ సి.ఐ రఘుపతి**

సిరిసిల్ల టౌన్: మార్చి 21(ప్రజా జ్యోతి)జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే సిరిసిల్ల మిగతా 2లో..

## మహిళల భద్రత కు ప్రాధాన్యం

- వేదింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్.,(ఐజి)
- ఆపదలో తోడుగా....మహిళలకు అండగా పూర్తి భద్రతనిస్తున్న రామగుండం కమీషనరేట్ షి టీమ్స్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 21: రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్.,(ఐజి) తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లో, పని ప్రదేశాల్లో , ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారు. బాధితులకు నిత్యం అండగా మిగతా 2లో..



# అంతర్ పంటల సాగు ద్వారా మంచి ఆదాయం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ముత్తారం ఒడేడు గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగులో అంతర్ పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి-21: ఆయిల్ పామ్ సాగు ద్వారా మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలతో మంచి ఆదాయం లభిస్తుందని, అంతర పంటల సాగు పటిష్టంగా చేసే విధంగా అవసరమైన సహాయ, సహకారాలు వ్యవసాయ, ఉద్యన వన శాఖల ద్వారా అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులకు తెలిపారు. గురువారం ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటించి ఆయిల్ పామ్ తోటలో వేసిన అంతర పంటలను పరిశీలించి, రైతులతో చర్చించి అంతర పంటల వలనకలుగుతున్న లాభాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ కు పంట వివరాలను తెలియజేశారు. దాదాపు 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట వేసి రెండు సంవత్సరాలు దాటిందని, వచ్చే సంవత్సరం దిగుబడి ఆశించే విధంగా ఉన్నదని తెలిపారు. ఆయిల్ మిగతా 2లో..

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



సిరిసిల్ల టౌన్: మార్చి 21(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి,పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధి లోని గ్రామాల్లో ఎలాంటి నేరాలుఅధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...**
పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూ కోల్ట్ టీమ్లు 24 గంటలపాటు ముమ్మరంగా గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు మిగతా 2లో..





## ప్రతి గ్రామపంచాయతీలో 150 మందికి 'ఉపాధి' ప్రణాళికలు

**20వేల మంది కూలీలు పనిచేస్తున్నారు**
**వేసవిలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి**
**డీఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్**

మంథని (రామగిరి) మార్చి 21 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో 150 మంది కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని డీఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్ అన్నారు. గురువారం రత్నాపూర్ పరిధిలోని రామగిరి ఖిల్లాలో నడుస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. 266 గ్రామపంచాయతీలో ఉండగా, అన్ని గ్రామాలలో ఉపాధి పనులు నడుస్తున్నాయన్నారు. ప్రస్తుతం 20 వేల మంది ఉపాధి కూలీలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. కొన్ని ప్రాంతాలలో ఉపాధి వేతనం తక్కువగా వస్తుందని, ఇక్కడ పనితీరు మెరుగుపరచాలని, వేతనాలు పెరిగేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఉపాధి పని జరిగే ప్రదేశాలలో త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారని , ఎండ తీవ్రత తగలకుండా చిన్న డేరాలు ఏర్పాటు చేయాలనీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లో ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. పీడీ వెంట ఏపీడీ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు మల్కా అఖిలా, లింగాల సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్ సందేవేన జ్యోతి పాల్గొన్నారు.

## ఇసుక తవ్వకాలు రెండు గ్రామాల మధ్య చిచ్చు

**స్థానిక రెవెన్యూ అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు**



గంభీరావుపేట మార్చి 21 (ప్రజా జ్యోతి) : ఇసుక తవ్వకాలు రెండు గ్రామాల మధ్య చిచ్చు రేపాయి. పంచాయతీ కాస్త సముద్ర లింగాపూర్ గ్రామస్తులు ఈ రోజు స్థానిక రెవెన్యూ అధికారులు తాసిల్దార్, ఆర్ ఐ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. వారు తెలిపిన వివరాలు ఇలా. సముద్రా లింగాపూర్ గ్రామం నుండి నూతన గ్రామ పంచాయతీగా మల్లు పల్లె గ్రామం ఏర్పడింది కానీ ఇంకా పూర్తి రెవెన్యూ హక్కులు మేజర్ గ్రామపంచాయతీ అయిన సముద్రాల లింగాపూర్ కే ఉన్నయని సింగసముద్రం లోకి వెళ్లే లోతు వాగు నుండి ఇసుక తవ్వకలు చేయవద్దని భూగర్భ జలాలు అడుగంటి పోతున్నావని స్థానిక ఎమ్మార్వో కు ఫిర్యాదు చేయగా వారు స్పందించి ఇరు గ్రామాల నిర్ణయం మేరకే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కానీ ఈరోజు మళ్లీ మల్లు పల్లె గ్రామస్తులకు ఇసుక తవ్వకాలకు రెవెన్యూ అధికారులు వారి ఇష్టానుసారంగా చర్చలు జరిరుపకుండ ఇరు గ్రామాల మధ్య విభేదాలు కలగజేస్తూ ఇసుక పర్మిషన్ ఇవ్వడంపై జిల్లా కలెక్టర్ కు స్థానిక ఎమ్మార్వో ఆర్ఐ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు పత్రాన్ని అందజేయగా వారు సానుకూలంగా స్పందించి విచారణ చేసి న్యాయం చేస్తామని అన్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర రెడ్డి దేవ రెడ్డి మల్లేషం అనిల్ మహేష్ లు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 21 : మండలంలోని తారుపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన బొల్లి కళ్యాణి ఆముదాల భాగ్య సఖినపల్లి రాజయ్యల కుటుంబాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గురువారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనా వీణ సదయ్య కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ కాంగ్రెస్ పార్టీ బీసీసీ ఎల్ మండల అధ్యక్షుడు సబ్బని రాజమల్లు శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడేత్తుల సంపత్ బొల్లి మల్లయ్య ఔషధపు సంపత్ ఎర్రగొండ రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంతర్ పంటల సాగు ద్వారా మంచి ఆదాయం

మొదటిపేజీ తరువాయి..
పామ్ పరిశ్రమ ప్లాంట్ రాచపల్లిలో తొందరగా ప్రారంభిస్తే మిగతా రైతులలో నమ్మకం కలిగి చాలా మంది ముందుకు వచ్చే అవకాశం ఉన్నదని, మరింత ఎక్కువగా సాగు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ కు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై క్షేత్రస్థాయి పర్యటన రెండు రోజులు నిర్వహించాలని రైతులు కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రైతులకు సంపూర్ణంగా సహాయ, సహకారాలు అందిస్తామని ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును వరికి ప్రత్యామ్నాయంగా ప్రోత్సహిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగు లాభాలు, ప్రభుత్వం కల్పించే సబ్సిడీల పై వ్యవసాయ విస్తరణ అధికారులు విస్తృతప్రచారం నిర్వహిస్తారని, అదే సమయంలో రైతులు సైతం ఇతరులకు ఆయిల్ పామ్ సాగుతో వచ్చే లాభాల గురించి వివరించాలని కలెక్టర్ కోరారు.ఆయిల్ పామ్ సాగు అంతర పంటలలో కోకో, తమలపాకు మొదలగు వాణిజ్య పంటల సాగు పై



రైతులు దృష్టి సారించాలని క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా అధిక లాభం వచ్చే అంతర పంటలు, వాటి సాగు అవసరమైన నేల, పాటించాల్సిన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని, రైతులు పండించే అంతర పంటలకు మంచి మార్కెటింగ్ ఉండే దిశగా అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు.భూ సమస్యలు ఉన్న రైతులకు వాటి పరిష్కారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, దీని ద్వారా మన దరఖాస్తు స్థితిగతులు తెలుసుకోవచ్చని, ఈ అంశాన్ని రైతులు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.ధరణి ద్వారా రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు



చర్యలు తీసుకుంటున్నా మని, 90శాతం మేర సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, కోర్టు కేసుల్లో ఉన్న భూ వివాదాలు మాత్రమే పెండింగ్ లో ఉంటున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో క్షేత్రస్థాయిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అక్రమ ఇసుక రవాణాను వెంటనే నియంత్రిస్తామని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ప్రాదాన్యం

మొదటిపేజీ తరువాయి..
ఉండి ధైర్యం చెప్తారు. నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పనిలేదు. డయల్ 100, వాట్సాప్, క్యూఆర్కోడ్ తదితర అనేక విధానాల్లోనూ ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు. మహిళలు మరియు పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో షీ టీమ్స్ ప్రతిరోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుంది నిరంతర నిఘా ఉంటుంది ఆడపిల్లలను,మహిళలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి.. ఎలాంటి కఠిన శిక్షలు వేస్తున్నారో షీటీమ్స్ కాలేజీల్లో, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒకవేళ నిందితుడు మైనర్ అయితే అతడికి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రామగుండం కమినరేట్ నందు 2024 సంవత్సరం లో ఇప్పటి వరకు (19 మార్చ్ 2024 ) షి టీమ్ అవగాహన కార్యక్రమాలు 166 నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 15 మంది అమ్మాయిలు రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం వారిని ఆశ్రయించగా వారిని వేధించిన వారిని పట్టుకుని వారిలో కొంతమంది పై కేసులు నమోదు చేయడం జరిగింది మరియు కొంతమందిని కౌన్సిలింగ్ చేసి బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు. గత వారం రోజులుగా ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద మోటార్ సైకిల్ పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ అమ్మాయిలని ఈవిటీజింగ్ చేస్తున్న 12 మందిని ఆకతాయి లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి వద్ద నుండి ఏడు మోటర్ సైకిల్స్ స్వాధీనం చేసుకుని వారందరిపై పెద్దపెల్లి, మంచిర్యాల, సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా మహిళలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, షీ టీం నెంబర్ 6303923700 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చు వెంటనే అందుబాటులో ఉంటుంది. మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

మొదటిపేజీ తరువాయి..
చేసిన జిల్లా ఎస్పీ. పోలీస్ అధికారులు,సిబ్బంది నిస్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా సందర్శించి ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలపాలన్నారు.పోలీస్ సిబ్బందికి కేటాయించిన గ్రామాలను తరచు పర్యటిస్తూ గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక , సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు.

**ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకట్రావుపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.**

లోక్ సభ ఎన్నికల సందర్భంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావుపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ గురువారం రోజున ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది డ్యూటీ రిజిస్టర్, వాహనాల తనిఖీ రిజిస్టర్ తనిఖీ చేసారు.అనంతరం చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తో మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.అక్రమ మద్యం, డబ్బు ,ప్రజలను ప్రలోభాలకు గురి చేసే విలువైన వస్తువుల రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు.ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట సి.ఐ సదన్ కుమార్, ఎస్.ఐ శేఖర్ రెడ్డి ,సిబ్బంది ఉన్నారు.







## పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

మొదటిపేజీ తరువాయి..
పట్టణ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ పోలీసు కవాతు నిర్వహిస్తున్నామని పట్టణ సి.ఐ తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ రఘుపతి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ,పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి సిరిసిల్ల పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ నుండి సుభాష్ నగర్, నెహ్రు నగర్, గోపాల్ నగర్, బి.వై నగర్, సుందరయ్య నగర్, వెంకంపెట్, నేతన్న చౌక్, అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు కేంద్ర బలగాలు జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ లు పట్టణ పరిధిలో అన్ని ప్రాంతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్టు షాప్ నిర్వాహకులపై కేసు నమోదు

ముస్తాబాద్ మార్చి 21(ప్రజాజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు బెల్టు షాపు నిర్వహకులపై కేసు నమోదు చేసిన ముస్తాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి.పోలీసుల కథనం ప్రకారం బెల్టు(మద్యం)షాపులు నిర్వహిస్తున్నారని పక్క సమాచారంతో గూడెం గ్రామానికి చెందిన ఈడుగురాళ్ల రాజేశం గౌడ్ వద్ద 18540 రూపాయల విలువైన మద్యం,కొమిరి ఎల్లం వద్ద 9060 రూపాయల విలువైన మద్యం,ఈడుగురాళ్ల రామచంద్రం వద్ద 20 వేల రూపాయల విలువైన మద్యం పట్టుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ముస్తాబాద్ ఎస్సై కే.శేఖర్ రెడ్డి తెలిపారు.



## కాంగ్రెస్ లో చేరిన మాజీ జడ్పీటీసీ

బీరుపూర్, మార్చి 21 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఉమ్మడి సారంగాపూర్ మండల మాజీ జడ్పీటీసీ ముక్క శంకర్ ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ ఎంపీపీ మాసర్తి రమేష్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుభాష్, తుంగూర్ మాజీ సర్పంచ్ గుడిసె శ్రీమతి జితేందర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, మల్లారెడ్డి, చిక్కుల్ల చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు వారి వెంట ఉన్నారు.

## సాయిబాబా ఆలయంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ప్రత్యేక పూజలు



జగిత్యాల టౌన్, మర్చి 21 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురువారం రోజున జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా మున్సిపల్ చైర్పర్సన్ గా నియామకమైన సందర్భంగా జ్యోతిలక్ష్మణ్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలు వలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలిశ్రీనివాస్, కౌన్సిలర్ చుక్క నవీన్, సాయిబాబా మందిరం చైర్మన్ బల్మూరి సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, వైస్ చైర్మన్ మారా కైలాసం, కోశాధికారి రాంకిషన్ రావు, కళాశ్రీ గుండేటి రాజు, అడువాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి

సుల్తానాబాద్ మార్చ్ 21( ప్రజా జ్యోతి) బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాధవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో రిసోర్స్ పర్సన్ మెప్మా సిబ్బంది లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ మెప్మా సిబ్బందితో మాట్లాడుతూ బ్యాంకులో పొందిన రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి కొత్త రుణాలు పొందాలని రుణాలు పొందిన వారు చెల్లించకపోవడంతో వారి సివిల్ స్కోర్ పూర్తిగా తగ్గిపోతుందని భవిష్యత్తులో రుణాలు పొందేందుకు ఎలాంటి అర్హత ఉండదని ఒకసారి అర్హత కోల్పోతే మరోసారి రుణం పొందే అవకాశం పోతుందని బ్యాంకులో పొందిన రుణాలను ప్రతినెల వాయిదాల పద్ధతిలో చెల్లించి తిరిగి రుణం పొందేందుకు అర్హత కలిగి ఉండాలని అన్నారు ఇట్టి రుణాలు మర్చి 31 వ తేదీ లోపు చెల్లించేలా రిసోర్స్ పర్సన్ మెప్మా లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం సి మౌనిక బ్యాంకు అధికారులు వంశీ ఫాతిమా మెప్మా ఆర్ పిలు పలువురు పాల్గొన్నారు.




# మంథని మున్సిపల్ నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు

**ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్లు**

మంథని, మార్చి 21 (ప్రజా జ్యోతి)మంథని మున్సిపల్ అవిశ్వాస పర్వాన్ని విజయ వంతం చేసి, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ఎన్నికయిన చైర్మన్, వైస్ చైర్మన్ లు,కౌన్సిలర్ల ను,సహకరించిన ఇతర నాయకులను రాష్ట్ర మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అభినందించారు.గురువారం హైదరాబాద్ ఆదర్శ నగర్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జరిగిన ప్రత్యేక కార్ర్యమంలో మంత్రి శ్రీధర్ బాబు మంథని మున్సిపల్ నూతన చైర్మన్ పెండ్రు రమాదేవి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య లకు, సహకారం అందించిన కౌన్సిలర్ల కు,అవిశ్వాసం మొదటి నుండి చైర్మన్ ఎన్నిక వరకు కృషి చేసిన ఇనుముల సతీష్ ,ఉప్పట్ల శ్రీనివాస్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నూతన పాలక వర్గం సహకారంతో రాబోయే రోజుల్లో మంథనిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కోడ్ కు ఒకటి రెండు రోజుల ముందే మంథని పట్టణ అభివృద్ధి కోసం 22 కోట్ల రూపాయల నిధులు విడుదల కావడం జరిగిందని,ఎన్నికలు ముగిసిన అనంతరం పనులను యుద్ద ప్రాతిపదికన చేసే విధంగా చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్స్ కృషి చేయాలని కోరారు.పట్టణ ప్రజలు కోరుకునే ఆదర్శ వంతమైన ,నీతి మంతమైన పరిపాలన అందిస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట ను పెంచే విధంగా కొత్త పాలక వర్గం పరిపాలన ఉండాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు మంథని మున్సిపల్ నూతన పాలక మండలి పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి,అవిశ్వాసం కు సంపూర్ణ మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అవిశ్వాసం నోటీసు నుండి మొన్నటి నూతన ఛైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక వరకు దాదాపు 50 రోజుల పాటు కష్టపడి పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మంథని మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సతీష్ కు , ఉప్పట్ల శ్రీనివాస్ కు ,ముస్కుల లోకేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి లకు మంత్రి సమక్షంలో ధన్యవాదాలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తో పాటు పెద్దపల్లి మాజీ ఎం.పి. చెలిమల సుగుణ





కుమారి,మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి,వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్స్ వేముల లక్ష్మి, కొట్టే పద్మ,నక్క నాగేంద్ర వి.కె.రవి, చొప్పకట్ల హనుమంతు,కుర్ర లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుముల సతీష్ , ఉప్పట్ల శ్రీనివాస్,గుండా పాపారావు, వేముల సమ్మయ్య,కొట్టే రమేష్,నక్క శంకర్, ముస్కుల లోకెంధర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, లోకే రాము,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణ వైభోగం

**'నమో నరసింహ' నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

**భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ**

**ఘనంగా మహానధాన కార్యక్రమం**

**ఆలయ అర్చకులు తెల్లవర్జుల ప్రదీప్ శర్మ**

**ఆలయ కమిటీ చైర్మన్ చిట్ల చంద్రమౌళి**

జమ్మికుంట, మార్చి21( ప్రజా జ్యోతి): అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణం కనులారా తిలకించేందుకు వేలాది భక్తులు తరలివచ్చారు... ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి ఎర్ర గుట్టల పైన కొన్ని వందల సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణం గురువారం ఉదయం ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా శోభిల్లుతు ఉండగా ఆలయ అర్చకులు తెల్లవర్జుల ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో వేద



పండితుల మంత్రోశ్చరణలు, భక్తుల 'నమో నరసింహ' నామస్మరణతో స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది.. స్వామివారి కళ్యాణోత్సవ వేళ భక్త జనమంతా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఘట్టాన్ని కనులారా తిలకించారు. దివ్య ముహూర్త సమయమైన దేవతామూర్తుల శిరస్సు పై జీలకర్ర బెల్లం పెట్టారు. మంగళ సూత్ర ధారణను పండితులు రమణీయంగా సాగించారు. తలంబ్రాల ఘట్టాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీట్ల చంద్రమౌళి, వైస్ చైర్మన్ మూడేళ్ల రమేష్, క్యాషియర్ చుక్క వెంకటేశ్వర్లు, చిన్న కోమటి పల్లి,మాజీ సర్పంచ్ చెట్ల సరోజన– నాగన్న, ఉపసర్పంచ్ చుక్క రవి,ఆలయ ధర్మకర్తలు చిట్ల శ్రీనివాస్, మూడెడ్ల రమేష్, మూడేడ్ల శ్రీనివాస్, వెల్లి శేషు, బుర్ర రఘు, కొత్తపల్లి శంకర్, గూడెపు రమేష్, మారేపల్లి రాజయ్య, భక్తులు పాల్గొన్నారు..

# గ్రామాల్లో ఆగని మందు దందా!

**ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు....**

**మద్యం ప్రియుల నుండి అడ్డగోలు వసూల్**

గంభీరావుపేట మార్చి 21 (ప్రజా జ్యోతి) : గ్రామాల్లో ఎక్కడ చూసినా బెల్టు షాపుల కిక్కు ఫుల్ గా కనిపిస్తోందని ఏ గ్రామంలో చూసినా, ఏ తండాల్లో చూసినా బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని తనిఖీలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు గప్చుప్ న ఉంటే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యమంత్రి ఆదేశాలు బేకాతరు చేస్తున్నారని ప్రజాబంధు పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మండిపడ్డారు. గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్ల జిల్లాతో పాటు మండలంలో బెల్ట్ షాపులు జోరుగా సాగుతున్నాయి. వయసుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిస అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.యువత మద్యానికి బానిసై మరణాలకు దిగుతూ నేరస్తులుగా మారి పలు కేసుల్లో చిక్కుకుంటున్నారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా బెల్ట్ షాప్ లు నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడక పోవడంతో అంతేర్యమేమిటని అన్నారు.బెల్టు షాపుల్లో అబ్కారీ శాఖ అధికారులకు భారీగా ముడుపులు మూడుతున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో బెల్ట్ షాపుల్లో తూతూ మంత్రంగా తనిఖీలు చేపడుతూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పల్లె ప్రాంతాల్లో తండాల్లో ఎక్కడ చూసినా పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపుల నిర్వహణ చేపడుతూ ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు నిర్వహిస్తున్నట్లు ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి. అంతేకాకుండా ఒక్కో బెల్టు షాపు నుంచి ఎక్సైజ్ శాఖలోని కొంతమంది అధికారులు భారీగా ముడుపులు చెల్లించుకున్నట్లు బెల్టు షాపుల నిర్వాహకులే స్వయంగా ఆరోపించడం కొస మెరుపు.ఇదిలా ఉంటే మరోవైపు బెల్ట్ షాపుల నిర్వాహకులు క్వార్టర్ పై రూ.20 నుంచి రూ.30 బీర్ల పై రూ.30 నుంచి రూ.50వరకు అధికంగా వసూలు చేస్తూ దండుకుంటున్నారు. అయినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులే ఇంత జరుగుతున్న పల్లెలు, తండాల్లో గానీ ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూపకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఏది ఏమైనా అబ్కారీ శాఖ అధికారులు బెల్టు దుకాణాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించి పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు షాపుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా బంధు పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు.



### కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ..

బెల్ట్ షాపులను నివారించవలసిన ఎక్సైజ్, పోలీస్ రెవెన్యూ అధికారులు శాసనసభ ఎన్నికలు పూర్తిగానే బెల్టు దుకాణాలపై కన్నెత్తి చూడకపోవడంతో ఇక తమ ఇష్టానుసారంగా కొనసాగుతుందని బెల్టు దుకాణాల యజమానులు సంబరాలు మునిగిపోతున్నారు. ప్రభుత్వము ఆధీనంలో నడుస్తున్న లైసెన్స్ కలిగిన వైన్స్ షాపుల్లో లభించని వివిధ రకాల బ్రాండ్ల మద్యం బెల్టు దుకాణాలలో దర్శనమిస్తుందని పలువురు వాపోయారు.

## అదనపు ఎస్పీ గా వినోద్ కుమార్ భాద్యతలు



జగిత్యాల క్రైమ్ మార్చ్ 21 (ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా వినోద్ కుమార్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ను కలిసిమర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచాన్ని అందించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా అదనపు బాధ్యతలు చేపట్టిన వినోద్ కుమార్ కు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలుతెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలు



కొడిమ్యాల,మార్చి 21,(ప్రజాజ్యోతి):ప్రపంచ అటవీ దినోత్సవంను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో కరీంనగర్ కు చెందిన వివేకానంద డిగ్రీ,పిజి కళాశాల,ఎన్ఎస్ఎస్ బృందం తో కలిసి అటవీ శాఖ సిబ్బంది కార్యాలయం ఆవరణలోని పరిసర ప్రాంతాల్లో చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారిణి లత,డిప్యూటీ రేంజ్ అధికారి ముషీర్ అహ్మద్ సిద్దిఖీ,సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్**

గోదావరిఖని, మార్చి 21 (ప్రజా జ్యోతి) పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ పారిశుద్ధ్య విభాగం అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం పారిశుద్ధ్య తనిఖీ అధికారులు , పారిశుద్ధ్య వాహనాల చోదకులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై నగర ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉందని,విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని అకారణంగా,ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావద్దని హెచ్చరించారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని, ఇంటివద్దనే తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలా గృహస్థులకు అవగాహన కల్పించాలని అన్నారు . చెత్త ఆరు బయట పడవేయకుండా పారిశుద్ధ్య వాహన సిబ్బందికి మాత్రమే అందించేలా సూపర్వైజర్లు , సిబ్బంది బృందాలుగా వెళ్ళి గృహస్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. వాహనాల ఇంధనం ఆదా చేయాలని చోదకులను ఆదేశించారు.అనంతరం నగరంలో వివిధ చోట్ల జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు.కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్ సుందర్ , సునీల్ , నాగ భూషణం ఉన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు
# అండగా మాజీ సర్పంచ్ దంపతులు

**విద్యార్థులకు సొంత నిధులతో ఉచిత బస్సు సేవలు**
**అమ్మాయిలకు ఉన్నత చదువులకు ఎల్ఐసి పాలసీలు**
**మాజీ సర్పంచ్ కోడిగూటి శారద- ప్రవీణ్**

జమ్మికుంట, మార్చి21( ప్రజా జ్యోతి): నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని బలంగా నమ్మిన మాజీ సర్పంచ్ కోడిగూటి శారద– ప్రవీణ్ తన సొంత డబ్బులతోతెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను తీసుకెళ్లి వివిధ పరీక్ష కేంద్రాల్లో పరీక్ష వ్రాయించి మళ్ళీ విద్యార్థుల ఇంటికి తరలిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు..వివరాల్లోకి వెళ్లితే హుజురాబాద్ మండలం శాలపల్లి – ఇందిరానగర్ కు చెందిన మాజీ సర్పంచ్ కోడిగూటి శారద – ప్రవీణ్ తన సొంత డబ్బులతో ఈ విద్యా సంవత్సరంలో ఒక కొత్త స్కూల్ బస్ కొనుగోలు చేసి శాలపల్లి– ఇందిరానగర్ కి చెందిన విద్యార్థులను చెల్పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రతిరోజు విద్యార్థులను తీసుకెళ్లి పాఠశాల తరగతులు పూర్తికాగానే మళ్లీ వారి ఇంటి వద్ద క్షేమంగా దింపుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకి సేవాలందిస్తున్నారు.. గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకి చెల్పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 57 మంది విద్యార్థులని హుజురాబాద్ పట్టణంలో 5 పరీక్ష కేంద్రాలలో విద్యార్థులని తీసుకెళ్లి పరీక్ష పూర్తికాగానే మళ్ళీ వారి స్వగృహాలకు దింపుతూ స్వయంగా కొడుగూటి ప్రవీణ్ స్కూల్ నడుపుతూ విద్యార్థులకు సేవలందిస్తున్నారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకి తన వంతుగా ఏ సహాయం అయినా అందిస్తానని తెలిపారు.. అమ్మాయిల ఉన్నత చదువుల కోసం ఎల్ఐసి సంస్థ లో పాలసీలు తీసుకొని భవిష్యత్తులో వారి చదువులకు, పెళ్లిళ్లకు ఉపయోగపడే విధంగా ప్రతి సంవత్సరం ఎల్ఐసి ప్రీమియం కూడా చెల్లిస్తున్నానని తెలిపారు.పదవ తరగతి పరీక్షల్లో 10/10 జీపీఏ



సాధించిన విద్యార్థులకు కూడా తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తానని ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోడిగూటి శారద– ప్రవీణ్ తెలిపారు..అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సకాలంలో తీసుకెళ్లి ప్రశాంతంగా పరీక్షలు వ్రాసుకొనుటకు చేయూతనిస్తున్న మాజీ సర్పంచ్ కోడిగూటి శారద– ప్రవీణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ ఓట్లతో గెలిచి బీసీలను పట్టించుకోలేని ప్రభుత్వాలు

**బీసీ కార్యవర్గ అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 21 (ప్రజా జ్యోతి) :ఏ ప్రభుత్వమైన బీసీ ఓట్లతో గెలిచి బీసీలను పట్టించుకోవడంలేదని బీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకుల తో సమావేశం ఏర్పాటు జరిగింది.దీనిలో భాగంగా నల్ల వెంకటేశ్వర్ మాట్లాడుతూ అధిక శాతం ఉన్న బీసీలను పట్టించుకోవడంలేదన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ, 37% ఉన్న బీసీల రిజర్వేషన్ను 27% కి చేసిందని దీనిని 50 శాతం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కుల గణన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని.బీసీ విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలన్నారు.బిసి ఉద్యోగుల రిజ



ర్వేషన్ సౌకర్యం వెంటనే కల్పించాలనిపేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర బీసీ సబ్ ప్లాన్ ఇంటర్ ఏర్పాటు చేయాలని,అద్దె భవనంలో ఉన్న బీసీ గురుకులలాను పర్మినెంట్ భవనాలుగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే బీసీలకుక్రిమిలేయర్ ను ఎత్తివేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బీసీ విద్యార్థిని స్కూల్ కళాశాల స్థాయిలో హాస్టల్లోమెస్చార్జీలు పెంచాలన్నారు.పార్టీలు ఏదైనా బీసీ అభ్యర్థికి బిసి సంక్షేమ తరపున మద్దతు ప్రకటించాలని ఏకగ్రీవంగా దీన్నితీర్మానంచేస్తున్నామని దీనిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటే సాధించలేనిది ఏంలేదనిఅన్నారు.ఈకార్యక్రమంలో బిసి సంక్షేమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, బొమ్మలశంకర్, శ్రీకాంత్అధ్యక్షులు మాచర్ల సదానందం , బాలి అజయ్, బింగి వెంకటేష్, శ్రీనివాస్, బీసీనాయకులు,కృష్ణమూర్తి ,భూమేశ్వర్,సురేష్ ,ఆనందు,వరద రాజు,నరసింహారావు బిసి సంక్షేమ నాయకుల తో పాటు తదితరులు పాల్గొన్నారు .

# మౌలిక వసతులకు కొత్త పాలక వర్గం శ్రీకారం చుట్టాలి

**కొత్త చైర్మన్ పైనే కోటి ఆశలు**

మంథని,మార్చి 21 (ప్రజా జ్యోతి): మంథని మేజర్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాల్టీగా రూపాంతరం చెందింది.పట్టణం శివారు ప్రాంతాలకు విస్తరిస్తోంది.మున్సిపాల్టీలో 13 వార్డులకు 4,5,6 వార్డుల్లో అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన అంతంత మాత్రమే.శ్రీరామ్ నగర్, కూచి రాజ్ పల్లి,గంగాపురి,గొల్లగూడెం,బోయిన్ పేట్ ప్రాంతాలకు సరైన సిసి రోడ్లు,డ్రైనేజీలు లేవు.గత పాలకవర్గం ఏలుబడిలో ప్రజల విన్నపాలను పట్టించుకోలేదు.నిన్న, మొన్న ఏర్పడ్డ నూతన కాలనీలలో సకల సదుపాయాలు కల్పించిన గత మున్సిపల్ చైర్ పర్సన్ 60 ఏళ్లుగా నివాసముంటున్న వాడల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదనే విమర్శలు వచ్చాయి.గంగాపురిలో నేటికీ మట్టి,బురద రోడ్లు దర్శనమిస్తున్నాయి.పలు వార్డుల్లో డ్రైనేజీలు లేక ఉన్న డ్రైనేజీలు పూడిక నిండి తేలికపాటి వర్షానికే మురుగు నీరు ఉప్పొంగి నివాస గృహాలలోకి చేరడం పరిపాటిగా మారింది.నేటికీ ఉస్మాన్ పుర లో తాగునీటి తిప్పలు తప్పడం లేదు.వీరికి మిషన్ భగీరథ రక్షిత మంచినీరు అందని ఆకాశ గంగే.కూలీ జనాలకు ఆసరాగా నిలిచిన ఉపాధి హామీ పథకం మున్సిపాలిటీ ఏర్పాటుతో ఉన్న ఉపాధి కాస్తా చేజారి పోయింది. విధి లేని పరిస్థితిలో ఉపాధి హామీ కోల్పోయిన కూలీ నాలి జనాలు హోటల్లో పనికి కుదిరి అంట్లు తోముతున్నారు.



పదవీ వ్యామోహం, ధన దాహం,తల బిరుసు తనంతో వ్యవహరించిన గత పాలక వర్గ పెద్దలు కళ్లముందే ఉనికి కోల్పోయి తగిన మూల్యం చెల్లించాల్సి వచ్చింది.

### ఇకనైనా మార్పు రావాలి

తొమ్మిదేళ్ళ నిరంకుశ పాలన అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ల తో నూతన కార్యవర్గం కొలువు తీరింది. కొత్త చైర్మన్ మంథని పట్టణాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించాలి.అప్పుడే తన పనితీరు ప్రతిఫలిస్తోంది. అవినీతి అక్రమాలకు తావులేని సు పరిపాలనను మంథని ప్రజలకు అందించాలి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజల స్వేచ్ఛకు భంగం కలగకుండా వ్యవహరించాలి. మంథని ఎమ్మెల్యే ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దాలి. మంథని మునిసిపాలిటీలో అస్తవ్యస్తమైన వ్యవస్థలను చక్కదిద్దాలి. ముందు చూపుతో ప్రజల సహకారంతో సుస్థిర అభివృద్ధికి ప్రణాళికలు వేసి బాటలు వేయాలి. గతంతో పోలిస్తే మెరుగైన సేవలు అందించాలి. పట్టణంలోని అన్ని వార్డుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అభివృద్ధి కోసం అవసరమైన నిధులతో ప్రణాళికలను రూపొందించాలి. శివారు వార్డుల్లో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలి.డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం కనుగొనాలి.చౌరస్తాలో మూత్ర శాలలు ఏర్పాటు చేయాలి.ఎండలు మారుతున్న ప్రస్తుత తరుణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు తీసుకోవాలి.పక్కా పార్కింగ్ స్థలాలు ఏర్పరచాలి.ఇరుకు రోడ్లను విస్తరించాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ కూడా మొదలుపెట్టాలి. మంచి చేస్తే ప్రజలు ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుని చూస్తారు. ఈ ఒక్కటి గ్రహించి ముందుకు సాగితే చాలని మంథని ప్రజలు ఆశిస్తున్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న వెంకటేశ్వర స్వామి ఆలయం

**కొలిచినవారికి కొంగు బంగారంగా నిలుస్తున్న వెంకటేశ్వర స్వామి.**
**జాతర ఏర్పాటు పనుల్లో ఆలయ కమిటీ సభ్యులు**
**శనివారం మొదలు మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు**
**రాతికట్టడాలతో అతి పురాతన ఆలయం గా ప్రసిద్ధి**



మెట్ పల్లి ప్రతినిధి (ఇబ్రహీంపట్నం) మార్చ్ 21( ప్రజా జ్యోతి) :దాదాపు ఐదు వందల సంవత్సరాల కాలం నాటి ఆలయాలలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఆలయం రాతితో ఏర్పాటు చేయబడి ఆలయ గర్భాలయం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామివారి మూల విరాట్ మూడు మీటర్ల పోడవుతోపాటు స్వామివారి కుడి భాగాన గోదాదేవి అమ్మవారు రెండుమీటర్ల, స్వామివారి ఎడమ భాగాన రామనుజులవారి రాతి విగ్రహాలు కొలువు దీరి ఉన్నాయి. ఈఆలయంలో 12 మంది ఆళ్వారులు, సాల గ్రామాలు, గర్భాలయం పైన పద్మవ్యూహం తో రాతితో చెక్క బడ్డాయి. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన అతి పురాతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం గోదావరి నదితిరన ఉంది ఈ ఆలయం ప్రతి సంవత్సరం వార్షికంగా హోలీ కి మూడు రోజుల ముందు నుండి. దేవాలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఉత్సవాలు జరుగుతాయి. కొన్ని సంవత్సరాలుగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ యజ్ఞర్చకులు చక్రపాణి వాసుదేవాచార్యులు ,చక్రపాణి నరసింహమూర్తి చార్యులు లచేతుల మిదుగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, యజ్ఞము, ఆలయ బలిహరణం కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాస్ చార్యులు,మంత్రరాజం జానకిరామచార్యుల చే నిర్వహిస్తారు. ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహ మండపం ,యజ్ఞ మండపము, కళ్యాణ మండపము, తులసి కోట, శివపార్వతుల ప్రతిరూప మైన రావి,వేప,ఉసిరి చెట్లు భక్తుల పూజలు అందుకుంటు న్నాయి. ఈ ఆలయానికి కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి చెంది ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుండి బ్రహ్మోత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి బ్రహ్మోత్స వాలకు అన్ని సిద్ధం చేశారు.

**బ్రహ్మోత్సవాల్లో భాగంగా రోజువారీ కార్య క్రమాలు ఇలా ఉన్నాయి**

23/03/ 2024 శనివారం ఉదయం ఎనిమిది గంటలకు ఆలయంలో గోదావరి జలాలతో అభిషే కాలు అనంతరం నిత్యవిధి ఆరాధనం,స్వస్తి వచనం, దేవతామూర్తుల స్థాపనలు, అగ్ని ప్రతిష్ట, హోమము, ధ్వజారోహణం, గరుడపెల్లి, ఆలయ బలిహరణం అనంతరం నిత్యవిది కార్యక్రమాలు 24/03/2024 అదివారం ఉదయం ఎనిమిది గంటలకు ఆలయంలో గోదావరి జలాలతో అభిషేకాలు,స్వామి వారి మూల విరాట్ కు పూలభిషేకం అనంతరం నిత్యవిధి ఆరాధనం,స్వస్తి వాచనం, దేవతామూర్తుల స్థాపనలు, హోమము, నిత్య పూర్ణాహుతి ,బలిహరణం అనంతరం ఆలయ నిత్యవిది కార్యక్రమాలు 25/03/2024 సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు గోదావరి జలాలు, పంచామృత అభిషేకాలు స్వామి వారికీ నిర్వహించిన అనంతరం, నిత్యస్వస్తి వచనం ,యజ్ఞము పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం వెంకటేశ్వరస్వామి అలివేలుమంగా పద్మావతి అమ్మవారు గ్రామ ప్రదక్షణ ఎదుర్కోలు మహోత్సవం అనంతరం కల్యాణ మండపంలో అలివేలు మంగమ్మ ,పద్మావతి శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి వారికీ అర్చకులు చేతుల మీదుగా కళ్యాణం జరిపించ బడుతుంది. అనంతరం స్వామివారి భక్తులకు గ్రామఅభివృద్ధి కమిటీ, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం, రాత్రికి స్వామివారి రథము గ్రామంలో ఊరేగింపు ప్రదక్షిణ, అనంతరం అర్చకులకు పండితులకు సన్మాన మహోత్సవ కార్యక్రమం జరుగనుంది

**భక్తులకు కొంగు బంగారంగా వెంకటేశ్వర స్వామివారు**

**- ఆలయ అర్చకుడు..**
**మంత్ర రాజం శ్రీనివాసు చార్యులు_**

దాదాపు 5 వందల సంవత్సరాల క్రితం పూర్వికులు నిర్మించిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఐదు వందల సంవత్సరాల చరిత్ర ఉన్నట్లు పండితులు అంచన వేశారు. ఈ ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నావా రికీ వారు అనుకున్న కోరికలు నెరవేర్చే దేవుడిగా ప్రసిద్ధి చెందింది. దీంతో ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది.

**గ్రామస్తుల సహకారంతో ఘనంగా బ్రహ్మో త్సవాలు**

**ఆలయకమిటీ చైర్మన్ ఆరె నరేంధర్.**

ప్రతి సంవత్సరం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మో త్సవాలు గ్రామస్తుల,భక్తుల సహకారం తో జరుగుతు న్నాయి. అనాదిగా ఈ బ్రహ్మోత్సవాలు మూడురోజులపాటు జరుగుతుంటాయి. భక్తులకు ఆరాధ్య దైవం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తుంటారు.

---



## సీఎంఆర్ రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మార్చి–21: ఖరీఫ్ 2023–24 గాను సీఎంఆర్ రైస్ డెలివరీని ఏప్రిల్ 30 లోగా తప్పని సరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలె క్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో ఖరీఫ్ 2023–24 సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించారు.సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలనీ, గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమ యంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించక పోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డి.టి. సి.ఎస్., రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.



---

## ఖని లో 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్

గోదావరిఖని, మార్చి 21 (ప్రజా జ్యోతి): గోదావరిఖని లో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ పరిశీ లించారు.గురువారం ఈ స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల, సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ పరీక్ష కేంద్రాలను ఆయన సందర్శించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్వి జిలెటర్లు దృష్టి పెట్టాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని,రామగుండం పోలీస్ కమీష నరేట్ వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అప్ర మత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అధి కారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు. పదవతరగతి పరీక్షలు కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రశ్నపత్రాలు తీసుకు వెళ్ళడం ఎగ్జామ్ పూర్తయిన తర్వాత జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చే వరకు పోలీసు భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని,విద్యా ర్థులు ఎవరు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా సహజంగా పరీక్షలకు హాజరై రాయాలన్నారు.పరీక్షా



కేంద్రాల్లోకి ఎలాంటి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరిక రాలకు అనుమతి లేదన్నారు. కమిషనర్ వెంట గోదావ రిఖని ఏసిపి ఎం. రమేష్ ,గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేన రెడ్డి ఉన్నారు.

---

## విద్యుత్ ఏఈ మల్లయ్యను అభినందించిన ప్రజలు

**చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ వెంటనే స్పందించిన ఏఈ**

మంథని, మార్చి 21 (ప్రజాజ్యోతి): మంథని పట్టణం లోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చెడిపోవడంతో వెంటనే స్పందించిన ఏఈ చిన్నాల మల్లయ్య దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేయించడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ ఎస్ 6 మంథని 100 కె వి ఏ 11 కెవి ఫ్యూజ్ 11 కె.వి సైడ్ ఫేస్ కాయిల్స్ పూర్తిగా పంచర్ అవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. డి టి ఆర్ ఫెయిల్ ట్రాన్స్ఫార్మర్ తీగలపై కోతి పడి ట్రాన్స్ఫార్మర్ బర్న్ కావటంతో ఆయిల్ లీకేజ్ వల్ల కాయిల్స్ మొత్తం కాలి పోయాయని ఏఈ మల్లయ్య తెలిపారు. వినియోగదా రుల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే తమ సిబ్బందితో అక్కడికి చేరుకున్న ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు అక్కడే ఉండి బాగు చేయించడం పట్ల విద్యుత్ వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ నుండి ఆయిల్ పూర్తిగా లీక్ కావడం మూలంగా ఈ పరిస్థితి ఏర్పడిందని ఏఈ తెలిపారు. చెడిపోయిన ట్రాన్స్ఫారం బదులు మరొక ట్రాన్స్ఫార్మర్ను తెచ్చి అక్కడ ఏర్పాటు చేయడం మూలంగా విద్యుత్ సరఫరా అంతరానికి తెరపడింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు లైన్మెన్ రమేష్ జూనియర్ లైన్మెన్లు శంకర్ రవి జగన్ సందీప్ లు ఏడు గంటలు కష్టపడి కొత్త ట్రాన్స్ఫార్మర్ బిగించారు.



---



## లెందర్ ప్రథమ వర్ధంతికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు



గోదావరిఖని, మార్చి 21 (ప్రజా జ్యోతి): రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సోదరుడు శైలెందర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమనికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణ రావు, ఎసిపి రమేశ్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ హాజర య్యారు. గురువారం రామగుండం లోని రాజ్ ఠాకూర్ నివాసంలో జరిగిన కార్యక్రమానికి హాజరై శైలెందర్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాల సందర్శన

**పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**

పెద్దపల్లి ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి 21: పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) గురువారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరిఖని లోని ప్రభుత్వ బాలికల పాఠశాల, సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ లోని పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పదవతరగతి పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రామగుండం



పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు. పదవతరగతి పరీక్షలు కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్ష సమయం కన్నా గంట ముందు పరీక్ష కేంద్రాల చుట్టూ పోలీస్ వారు తనిఖీ చేయడం జరుగుతుంది అన్నారు. ప్రశ్నపత్రాలు తీసుకు వెళ్ళడం ఎగ్జామ్ పూర్తయిన తర్వాత మరియు జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చే వరకు పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఎవరు కూడా పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు ఎవరు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా సహజంగా పరీక్షలకు హాజరై రాయాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి సెల్ ఫోన్ ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ ,గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల మిగిలిన సీట్ల భర్తీ కి దరఖాస్తులు



**ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6-9 తరగతులలో ఖాళీలు**

**టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్**

జమ్మికుంట, మార్చి21( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులం లో, గిరిజన సంక్షేమ విద్యాలయంలో, జనరల్ గురుకులాల్లో 6,7,8,9 వ తరగతి వరకు మిగిలిన ఉన్న సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ తెలిపారు..సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యా సంస్థలు సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ 2024-25 విద్యా సంవత్సరం కోసం 8 వ తరగతి పూర్తి చేసుకొని 9 వ తరగతి ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లో విద్యార్థినిలకు 80 సీట్లు, విద్యార్థులకు 80 సీట్లు, కరీంనగర్ జిల్లా అలుగునూర్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లో విద్యార్థినీలకు 80 సీట్లు, విద్యార్థులకు 80 రెగ్యులర్ సీట్లు భర్తీ చేయనున్నారనీ తెలిపారు..వీటితో పాటు గిరిజన సంక్షేమ గురుకులాలో 8వ తరగతి లో ఖమ్మం, పరిగి లో రెగ్యులర్ సీట్లు భర్తీ చేయనున్నారనీ తెలిపారు..ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ జనరల్ గురుకులాల్లో విడుదలైనటువంటి నోటిఫికేషన్ లో అన్ లైన్ లో విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఏప్రిల్ 21 శని వారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు.ఈ పోటీ పరీక్షలను ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లి దండ్రులకు ఆర్థిక భారం పడకుండా కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థిపై సంవత్సరానికి ఒక లక్ష 20 వేల రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యతోపాటు, మెరుగైన భోజనం, మెరుగైన వైద్యం, మౌలిక సదుపాయాల ఉంటాయని,నీట్, జే.ఈ.ఈ మరియు దేశ విదేశాల్లో చదివే విధంగా పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారని తెలుపుతూ నిరుపేదలకు తెలంగాణ గురుకులాలు వరమని ఇట్టి గొప్ప అవకాశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు బంగారం భవిష్యత్ కోసం బాటలు వేయాలని కోరారు.

## విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి), మార్చి 21: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో గలవిశ్వేశ్వరస్వామి ఆలయ ఏడవ వార్షికోత్సవాన్ని గురువారం రోజున గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరాజు హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీగోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గా జన



వీణసదయ్య కాంగ్రెస్ పార్టీ బీసీసీఎల్ మండలాధ్యక్షుడు సబ్బని రాజమల్లు మైనార్టీ సెల్మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పోచమ్మ తల్లి కృప కటాక్షం అందరిపై ఉండాలి

**జడ్పీ చైర్ పర్సన్ వసంత**

జగిత్యాల రూరల్, మార్చి 21 (ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండల నర్సింగాపూర్ వంజరిపల్లి గ్రామాల్లో పోచమ్మ బోనాల సందర్భంగా మహిళలతో కలిస జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత హాజరయ్యారు. వేలాది సంఖ్యలో మహిళలు సామూహిక బోనాల ఊరేగింపులో పాల్గొని పోచమ్మతల్లి కృప కటాక్షము అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని జగిత్యాల జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని పోచమ్మతల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ మంగలారపు మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమె వెంట ఉన్నారు.





## చెక్ పోస్ట్ వద్ద 24/7 పగడ్బందీగా తనిఖీలు

**అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి**

**రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి 21: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు 24/7 పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) తెలిపారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ గోదావరిఖని లోని గోదావరి బ్రిడ్జి వద్ద చెక్ పోస్ట్, జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అక్కడ విధుల్లో ఉన్న పోలీసులతో కలిసి వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, బస్సులను, ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ నిర్వహించాలని సూచించారు. వాహనాల తనిఖీలు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాత్రి సమయంలో రేడియం జాకెట్స్ ఉపయోగించాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవాలని సూచించారు. 50వేల రూపాయల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్తుంటే తగిన ధ్రువపత్రాలు లేకపోతే అమౌంట్ సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాలని సూచించారు. 10 లక్షల కంటే ఎక్కువ అమౌంట్ సీజ్ చేస్తే ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సబ్మిట్ చేయాలని సీపీ గారు తెలిపారు. చెక్ పోస్ట్ దగ్గర విధుల్లో ఉండే పోలీసులకు కావలిసిన అవసరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.సీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ ఇంద్ర సేన రెడ్డి, తదితరులు ఉన్నారు.





## ధర్మపురి దేవస్థానానికి బయలుదేరిన పారిశుద్ధ్య సిబ్బంది

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 21 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో ధర్మపురి దేవస్థానం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం మెట్ పల్లి మున్సిపల్ నుండి పదిమంది పారిశుద్ధ్య సిబ్బంది కార్మికులు పారిశుద్ధ్య పనులు నిర్వహించడానికి ధర్మపురి దేవాలయానికి బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముజీబ్, అశోక్, పారిశుద్ధ్య సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 7,705 మంది విద్యార్థులు హాజరు

**డి.ఈ.ఓ. డి.మాధవి**

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి) మార్చి -21:జిల్లాలో గురువారం నిర్వహించిన పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 7,705 మంది విద్యార్థులు హాజరు అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు.3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంటర్లను, డీఈఓ 5 పరీక్ష కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, ఇట్టి పరీక్షలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, 7,717 మంది విద్యార్థులకు గాను 7,705 మంది విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్షకు హాజరైనారని, 99.8 హాజరు శాతం నమోదు అయినట్లు, అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఇసుక డంపును సీల్ చేసిన రెవెన్యూ సిబ్బంది



మంథని మార్చి 21 (ప్రజా జ్యోతి) మంథని తహసిల్దార్ ఆదేశాల మేరకు సిరిపురం బ్యారేజ్ రోడ్ లో అక్రమంగా గుర్తు తెలియని వ్యక్తులచే నిల్వ చేయబడిన సుమారు 25 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపును రెవెన్యూ సిబ్బంది గురువారం సీజ్ చేశారు. గ్రామ పంచాయితీ కార్యాలయం సిరిపురం కు తరలించి గ్రామ కార్యదర్శికి కస్టడీ నిమిత్తం అప్పగించినట్లు ఆర్ఐ రాజిరెడ్డి తెలిపారు.సీజ్ చేసిన ఇసుక రక్షణ నిమిత్తం స్థానిక ఎస్ ఐ కి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

## మెట్ పల్లి పట్టణంలో కవాతు నిర్వహించిన కేంద్ర బలగాలు



మెట్ పల్లి ప్రతినిధి మార్చి 21 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో గురువారం కేంద్ర బలగాలైన సీఆర్పిఫ్ పోలీసులు పట్టణంలోని బస్ డిపో నుండి మనోహర్ గార్డెన్ వరకు కవాతు నిర్వహించారు. కేంద్ర బలగాలకు మెట్ పల్లి డియస్పి ఉమామహేశ్వర్ రావు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలో నిర్వహించిన కావాతు లో ప్రజలు వారికీ స్వాగతం పలికారు.పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించడనికి, ఎన్నికల్లో సమయంలో శాంతి భద్రతలను కాపాడడానికి రాష్ట్ర పోలీసులకు సహాయసహకరాలు అందించడానికి కేంద్రబలగాలు సహాయపడుతాయని డియస్పి తెలిపారు. ఈ కవాతులో సి ఐ నవీన్ కుమార్, ఎస్ ఐ చిరంజీవి, కేంద్రబలగాల కమండర్ లు, సైనికుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.